# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

ఆదివారం SUNDAY
9.3.2025

హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 14+4+32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 14+4+32 Pages SUNDAY supplement

సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 273 ‖ వెల (Price) రూ.8.00

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

## రక్తహీనతతో బాలింత మృతి

- మహిళా దినోత్సవం నాడే ఆదిలాబాద్ జిల్లాలో దారుణం
- కేసీఆర్ కిట్ లేక.. పోషకాహారం అందక మరణం
- బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ కిట్‌తో పౌష్టికాహారం
- నిలిపివేసిన రేవంత్ ప్రభుత్వం.. గర్భిణులకు శాపం

› 2

## పరిహారమన్న ఇయ్యి
## పురుగుల మందన్న ఇయ్యి

'అయ్యా రేవంత్‌రెడ్డీ.. కేసీఆర్ ఇచ్చిన నీళ్లు ఇప్పుడు కూడా వస్తయన్న నమ్మకంతోటి 11 ఎకరాల్లో వరి నాట్లు పెట్టినం. నీళ్లు రాక పదెకరాల్లో పంట ఎండిపోయి అప్పులు మిగిలినయి. మాకు నష్టపరిహారమిచ్చి ఆదుకో.. లేదంటే సచ్చిపోయేందుకు పురుగుల మందైనా ఇవ్వు' అంటూ సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం మొగ్గయ్యగూడేనికి చెందిన రైతు కొనకంచి కళమ్మ చేతులు జోడించి వేడుకున్నది. ఎండిన పొలాన్ని గొర్రెల మేతకు వదిలేసిన ఆమెను 'నమస్తే' పలుకరించగా పుట్టెడు దుఃఖంతో కండ్ల నిండా నీళ్లు దీస్తూ తన గోడు వెల్లబోసుకున్నది. › 9



## కాంగ్రెస్‌కు ఓటేసినందుకు
## చెంపలేసుకుంటున్నం

కేసీఆర్ ఉన్నప్పుడు యాసంగిలోనూ నీళ్లు పారినయ్. ఈ ఏడు వానకాలం నీళ్లు రాలే.. యాసంగికీ రాలె. నాకు ఎస్సారెస్పీ కాల్వ రెండు పక్కల ఏడెకరాల భూమున్నది. ఓ పక్క మూడెకరాలు, ఇంకోపక్క రెండెకరాలు ఎండిపోయింది. మూడు బోర్లు వేస్తే లక్షా యాభై వేల ఖర్చయింది. 200 ఫీట్లు తవ్వినా నీళ్లు పడలే. మా ఎమ్మెల్యే మందుల సామేలు సుక్క నీళ్లు రావంటున్నడు. ఏదో మార్పు వస్తదనుకొని కాంగ్రెస్‌కు ఓటేసినందుకు ఇప్పుడు చెంపలేసుకుంటున్నం.

- మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ఎదుట నూతనకల్ రైతు సాబాది మల్లారెడ్డి ఆవేదన ఇది



# ఎండకు పంటలు ఎండితే నన్ను తిడుతుండ్రు!

## ముఖ్యమంత్రి రేవంత్ వ్యాఖ్యలు

- ఎక్కడన్న చిన్నచిన్న ప్రమాదాలు జరిగినా నాపైనే తోస్తున్నరు
- నన్ను తిడితే ఏమొస్తది.. తిట్టే బదులు మాకు అండగా నిలబడండి
- పదేండ్ల పాలనానుభవంతో సలహాలివ్వాలని బీఆర్ఎస్‌కు సూచన
- ఇందిరా మహిళా శక్తి సభలో సీఎం రేవంత్‌రెడ్డి నిస్సహాయత
- రైతుల ఆందోళనలకు జడిసి ముఖ్యమంత్రి సానుభూతి మంత్రం
- రైతుల బాధలు తీర్చాల్సిందిపోయి తానే బాధల్లో ఉన్నట్టు ఏడుపు
- సీఎం వ్యాఖ్యలపై రాజకీయ విశ్లేషకులు, పరిశీలకుల విస్మయం
- రేవంత్ కొత్త నాటకమాడుతున్నారని రైతాంగం మండిపాటు
- కాళేశ్వరం అప్పగిస్తే 3 రోజుల్లో నీళ్లిస్తానన్న హరీశ్ సవాల్ మరోసారి వైరల్



ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలితే రేవంత్‌రెడ్డిని తిట్టొచ్చు.. రోడ్డు మీద ప్రమాదమైతే రేవంత్‌రెడ్డిని తిట్టొచ్చు.. ఎండకు పంటలు ఎండిపోతే రేవంత్‌రెడ్డిని తిట్టొచ్చు.. బీఆర్ఎస్‌కు ఇదేం సంబురం? మేము అధికారంలోకి వచ్చి పది నెలలు కూడా కాలేదు..అప్పుడే ఏడుపా? మీకు పదేండ్లు పాలించిన అనుభవం ఉన్నది. నీళ్ల సమస్యలు, కరెంటు సమస్యలపై సూచనలు చెయ్యండి. ప్రజా సమస్యలపైనా.. ప్రాజెక్టుల్లో ప్రమాదం వచ్చినా సూచనలివ్వండి.

- మహిళా దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఆదివారం నిర్వహించిన 'ఇందిర మహిళా శక్తి' సభలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, మార్చి 8 (నమస్తే తెలంగాణ): సీఎం రేవంత్‌రెడ్డి మరోసారి తన అసమర్థతను, నిస్సహాయతను చాటుకున్నారు. పంటలకు నీళ్లివ్వడం తన వల్ల కాదని చెప్పకనే చెబుతూ చేతులెత్తేశారు. పంటలు ఎండి, గుండెలు పగిలి రైతన్నలు ఉరికొయ్యలకు వేలాడుతుంటే ప్రభుత్వాధినేతగా ఆదుకోవాల్సిందిపోయి తానేమీ చేయలేనని చేతులు దులుపుకొన్నారు. నోటికాడి కూడు కోల్పోయి నిస్సహాయ స్థితిలో ఆత్మబలిదానాలు చేసుకుంటున్న అన్నదాతల మరణాలను.. రోడ్డు ప్రమాదాలతో పోల్చడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఎండాకాలంలో పంటలు ఎండో.. రోడ్డు ప్రమాదంలోనో ప్రజలు సచ్చిపోతే బీఆర్ఎస్ నేతలు తనను తిడుతున్నారని, తనను తిడితే ఏమొస్తదని చెప్పడంపై మండిపడుతున్నారు. ఓవైపు పెట్టుబడి సాయం అందకపోయినా అప్పులు తెచ్చి సాగు మొదలుపెడితే నీళ్లివ్వకుండా, కరెంటు కోతలు › 8వ పేజీలో



## కేసీఆర్ పాలనలో గుంట కూడా ఎండలె

పదేండ్ల కేసీఆర్ పాలనలో అలీసాగర్ లిఫ్టు ద్వారా పంటలకు పుష్కలంగా సాగునీరు అందింది. ఒక్క గుంట భూమి కూడా ఎండిన దాఖలాల్లేవు. అలీసాగర్ లిఫ్టు ద్వారా ఏటా రెండు పంటలు సంబురంగ పండించుకున్నం. వానకాలంలోపు లిఫ్టు ద్వారా పంటలు పండినయి. ఈ యాసంగిలో లిఫ్టు మీద ఆశలు పెట్టుకొని వరి సాగు చేస్తే అడియాశే అయింది. ఇప్పుడు పొట్టదశలో ఉన్న పంటలు నీళ్లందక ఎండిపోతున్నాయి. దీనికి తోడు భూగర్భ జలాలు అడుగంటిపోయి బోరు బావుల నుంచి నీళ్లు వస్తలేవు.

-నిజామాబాద్ జిల్లా నవీపేట మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన రైతులు రమణారావు, ప్రభాకర్, సత్తార్, సాగర్ ఆవేదన

› 6



## అప్పులపాలైనం..ఎట్ల బతుకాలె..!

'ఎప్పట్లెక్క నీళ్లస్తయని ఉన్న కొద్దిపాటి భూమిల వరి ఏసినం.. నీళ్లు లేక పంట ఎండిపోయి పెట్టుబడి మునిగినం. అప్పులు మీదవడ్డయ్. ఎట్ల బతుకుడు సారూ' అంటూ భువనగిరి మండలం వడపర్తిలో రైతు జిన్న మణెమ్మ గుండెలు బాదుకున్నది. ఎండిన పంటలను పరిశీలించేందుకు మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి శనివారం తమ పంట పొలాల వద్దకు రాగా ఆయన ఎదుట తన గోడు చెప్పుకుంటూ కంటికి ధారగా ఏడ్చింది.

## నీళ్లిచ్చి ఆదుకోండి

- నల్లగొండ డీఆర్సీ సమావేశంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేల గగ్గోలు › 6
- పంటలు ఎండిపోయి రైతులు తీవ్ర ఆవేదనలో ఉన్నారని వెల్లడి
- పురుగుమందు డబ్బాలు పట్టుకుని వస్తున్నారని చెప్పిన నేతలు
- బదులు చెప్పని మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, కోమటిరెడ్డి

## నేనూ కాంగ్రెసోన్నే
### నీళ్లందక మా పంటలు ఎండిపోతున్నయ్

- కేసీఆర్ ఉన్నప్పుడు పుష్కలంగా నీళ్లు..కాంగ్రెస్ వచ్చినంక ఎందుకొస్తలేవు
- కాలువపక్క పొలాలే ఎండుతున్నయ్.. రైతులమంతా భోరున ఏడుస్తున్నం
- ఏడాదిలో పదేండ్లు వెనక్కిపోయినట్టైంది.. కేసీఆర్ చరిత్రను తుడిచేయలేరు
- ఎమ్మెల్యే సామేలు నీళ్లే రావంటున్నడు.. రైతులు లింగారెడ్డి, మల్లారెడ్డి ఆవేదన
- జగదీశ్‌రెడ్డి, కిశోర్ ఎదుటే విలపించిన అన్నదాతలు.. సమస్యల ఏకరువు

నల్లగొండ ప్రతినిధి, మార్చి 8 (నమస్తే తెలంగాణ): 'దండం పెట్టి చెప్తున్నా.. నేను కాంగ్రెస్ కార్యకర్తనే.. ఓ రైతుగా నా బాధ చెప్తున్న. నాకు రుణమాఫీ కాలె. రైతుబంధు ఇంకా అందలే. మాకు కేసీఆర్ ఉన్నప్పుడు ఎనిమిది టర్మ్‌లు పుష్కలంగా నీళ్లొచ్చినయ్. పంటలు మంచిగ పండించుకున్నం. ఈ ఏడాది నాలుగు లక్షల అప్పు ఉన్నది. ఇప్పటికీ బోనస్ డబ్బులు రాలేదు. యాసంగిలో తొమ్మిదెకరాల పొలం పెడితే నాలుగెకరాలు ఎండిపోయింది. ఇంకో ఎకరం కూడా పోయేట్టుంది. నీళ్లు వస్తలేవు. ఈ సీజన్‌లో మా పొలం పక్కన ఉన్న కాలువకు నీళ్లే రాలేదు. అప్పులు తీరే దారి కనిపిస్తలేదు. దాదాపు ఇక్కడి రైతులందరిదీ ఇదేకథ. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతు పదేండ్లు వెనక్కి పోయిండు. కేసీఆర్ గవర్నమెంట్ చరిత్రను ఎవరూ తూడిచేయలేరు. కేసీఆర్ పాలనకు, కాంగ్రెస్ పాలనకు పోలికే లేదు' అని చెప్తూ సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త, రైతు ఇమ్మారెడ్డి › 2వ పేజీలో

## అయిలన్నా.. నీళ్లిస్తవని నమ్మి నాటేసినం

పంటలు ఎండినయ్.. నీళ్లిచ్చి ఆదుకోండి: రాజాపేట రైతుల ఆవేదన › 2



తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ ప్రజాభవన్‌లో వినతిపత్రం ఇస్తున్న కేపీహెచ్‌బీ కాలనీ వాసులు

## ముఖ్యమంత్రికి విన్నవించినా ప్రజాభవన్‌కు పరుగెత్తాల్సిందే!

- కేపీహెచ్‌బీలో తీవ్రమైన తాగునీటి ఇబ్బందులు
- సీఎం వనపర్తికి వెళ్తే అక్కడికిపోయి విన్నపాలు
- ప్రజాభవన్‌కే వెళ్లాలన్న సీఎం రేవంత్‌రెడ్డి › 5
- ప్లానింగ్ కమిటీ చైర్మన్ చిన్నారెడ్డికి వినతి



## ఆటోడ్రైవర్ ఆత్మహత్యాయత్నం

ఆర్థిక ఇబ్బందులతో పెట్రోల్ పోసుకున్న వినయ్‌కుమార్

లంగర్‌హౌస్‌లో ఘటన

› 10


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
| --- | --- | --- |
| ₹ 60 | 63 | 123 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 85 | 140 |

Conditions Apply

Issued in the interest of consumers


## పీఆర్సీ నివేదిక రెడీ!

- ఇప్పుడే మాకివ్వొద్దు.. ప్రభుత్వం సూచన
- నివేదిక స్వీకరణకు సర్కారు మల్లగుల్లాలు
- పెండింగ్‌లోనే బిల్లులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్
- పీఆర్సీతో మరింత ఒత్తిడి తప్పదని భయం
- ప్రభుత్వంపై ఉద్యోగులు, పెన్షనర్ల ఆగ్రహం


హైదరాబాద్, మార్చి 8 (నమస్తే తెలంగాణ): ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల వేతన సవరణలకు సంబంధించి పీఆర్సీ నివేదిక సిద్ధమైనా స్వీకరించేందుకు ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేయడం లేదని తెలుస్తున్నది. ప్రభుత్వ వైఖరి ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నదని చర్చ నడుస్తున్నది. సర్కారు వైఖరి ఉద్యోగవర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. కొత్త పీఆర్సీ ఇప్పట్లో లేనట్టేనా? అనే ఆందోళన వ్యక్తమవుతున్నది. పీఆర్సీ ప్రయోజనాలు ఇవ్వడం ప్రభుత్వానికి ఇష్టంలేదని ఉద్యోగులు మండిపడుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో మొదటి పీఆర్సీ గడువు 2023 జూన్ 30వ తేదీతో ముగిసింది. 2023 జూలై 1 నుంచి రెండో పీఆర్సీని ఇవ్వాల్సి ఉంది. కేసీఆర్ సర్కారు 2023 అక్టోబర్‌లో వేతన సవరణ సంఘాన్ని నియమించింది. ఉద్యోగ సంఘాల నుంచి పీఆర్సీ ప్రతిపాదనలు స్వీకరించింది. సుదీర్ఘ కసరత్తు తర్వాత కొన్ని నెలల క్రితమే పీఆర్సీ నివేదిక సిద్ధమైంది. రిపోర్టును సమర్పించేందుకు అధికారులు ప్రభుత్వ అనుమతి కోరారు. కానీ › 7వ పేజీలో



## కూరగాయలతోపాటే ఇసుక!

- వ్యవసాయ మార్కెట్లో ఇసుక అమ్మకాలు
- తాజాగా కాంగ్రెస్ సర్కారు నిర్ణయం
- ఇకపై మార్కెట్లలోకి పెద్దపెద్ద డంపర్ల రాక
- ఇది తెలివితక్కువ నిర్ణయం: క్రిశాంక్

హైదరాబాద్, మార్చి 8 (నమస్తే తెలంగాణ): వ్యవసాయ మార్కెట్‌కు వెళ్తే ధాన్యం, కూరగాయలు మాత్రమే కొనుక్కునే అవకాశం ఉండేది. ఇకపై కూరగాయలతోపాటు గుప్పెడు ఇసుక కూడా ఉచితంగా తెచ్చుకునే అవకాశం కలగనున్నది. విషయం వినడానికి ఎబ్బెట్టుగా ఉన్నా ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంతో ఇదే నిజం కాబోతున్నది. అన్ని వ్యవసాయ మార్కెట్లలో ఇసుక అమ్మాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క శనివారం › 8వ పేజీలో

కోడి మాంసం మరియు గ్రుడ్ల గురించి మీరు తెలుసుకోవలసిన వాస్తవాలు

వాస్తవాలను చదవండి
ఆ తర్వాత మీ స్వంత నిర్ణయం తీసుకోండి

- పూర్తిగా ఉడికించిన కోడి మాంసం లేదా గ్రుడ్లు తినటం ద్వారా బర్డ్ ఫ్లూ వైరస్ (H5N1) ఎప్పటికీ మానవులకు సంక్రమించదు.
- భారతీయ ఆహార పదార్థాలు వండే విధానంలో 70°C డిగ్రీలు ఆపై ఉష్ణోగ్రతలో ఉడికించబడుతోంది, తద్వారా బర్డ్ ఫ్లూ వైరస్ నశిస్తుంది.
- WHO/OIE ప్రకారం బర్డ్ ఫ్లూ వ్యాధి ప్రబలిన సందర్భంలో కోడి మాంసం మరియు గ్రుడ్లను పూర్తిగా ఉడికించడం, శుచి, శుభ్రతలు పాటించిన యడల వాటిని నిరభ్యంతరంగా తినవచ్చు.
- పచ్చి గ్రుడ్లను, ఉడికీఉడకని కోడి మాంసాన్ని తినకండి.

భారతీయ వంటకపు విధానంలో నమోదయ్యే ఉష్ణోగ్రతలు

| | | |
| --- | --- | --- |
| ఫ్రైయింగ్ | : | 150°C మరియు ఆపైన |
| బాయిల్డ్ ఎగ్ | : | 100°C |
| ఆమ్లెట్ | : | 150°C |
| బేకింగ్ | : | 130°C మరియు ఆపైన |
| తందూర్ | : | 240°C మరియు ఆపైన |
| కర్రీ | : | 140°C మరియు ఆపైన |

ప్రజా శ్రేయస్సు దృష్ట్యా జారీచేసినవారు:
పశుసంవర్ధక శాఖ, తెలంగాణ ప్రభుత్వం, హైదరాబాద్-28

Space Courtesy by:
తెలంగాణ పౌల్ట్రీ బ్రీడర్స్ అసోసియేషన్